నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 25 | పేజీలు: 4 | వెల: 4/- | మంగళవారం ● 13, ఆగస్టు 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

జూరాల గేట్లు మూసివేత

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12(నమస్తే ఉదయం): కర్నాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి వరద ఉధృతి క్రమంగా తగ్గడంతో సోమవారం జూరాల వరద నియంత్రణ అధికారులు ప్రాజెక్టు గేట్లను మూసివేశారు. జూరాల ప్రాజెక్టుకు 20,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదయింది. వరద ప్రవాహం తగ్గడంతో జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 318. 516 మీటర్లు కాగా, ప్రస్తుత 317.840 మీటర్లుగా ఉంది. జలాశయం పూర్తి స్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 8.300 టీఎంసీల నీరు ఉంది. నెట్టెంపాడుకు 750 క్యూసెక్కులు, కోయిల్ సాగర్‌కు 630 క్యూసెక్కులు, జూరాల కుడి కాలువకు 717 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 820 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

రాష్ట్రంలో విద్యుత్ కోతలు

- పులికల్ దళితవాడే ఇందుకు నిదర్శనం
- ఎక్స్‌లో పోస్ట్ చేసిన కెటిఆర్

హైదరాబాద్,ఆగస్ట్12 (నమస్తే ఉదయం): రాష్ట్రంలో విద్యుత్ కోతలు కొనసాగుతూనే ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో అయితే రోజుల తరబడి కరెంట్ ఉండడం లేదు. తెలంగాణలో కరెంట్ కోతల్లేవని, అన్ని రంగాలకు 24 గంటల కరెంట్ అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. అయితే కరెంట్ కోతలపై ప్రభుత్వం అబద్దాలాడుతోంది అనడానికి ఈ ఘటనే నిదర్శనం అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజ మండలం పులికల్ గ్రామంలోని దళిత వాడలో గత వారం రోజులుగా కరెంట్ లేదు. దళిత కుటుంబాలన్నీ చీకట్లోనే ఉంటున్నాయి. గ్రామంలోని ఇతర బీసీ కాలనీల్లో కరెంట్ ఉన్నప్పటికీ, దళిత వాడలో మాత్రం కరెంట్ లేదు. విషయంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. దళిత వాడలో వారం రోజులుగా కరెంట్ లేదు.. మిగతా.. 2లో

పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం

- ఎక్కడ చూసినా జ్వరపీడితులే
- ఆస్పత్రుల్లో బెడ్లు దొరకని పరిస్థితి
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్12(నమస్తే ఉదయం): తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పబ్లిసిటీ స్టంట్స్ మాని.. ఇప్పటికైనా పరిపాలనపై దృష్టి పెట్టాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. ఇవాళ రాష్ట్రంలో పరిపాలన ఆగమాగమైపోయిందని హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా విషజ్వరాలు ప్రబలుతున్నాయి. ఆ జ్వరాలతో ప్రజలు ప్రాణాలు విడుస్తున్నారు. హాస్పిటల్స్‌లో బెడ్లు దొరకని పరిస్థితి ఏర్పడింది. బెడ్లు దొరక్క చిన్న పిల్లలు కూడా చనిపోతున్నారు. ప్రజ్వల్ అనే 8 నెలల బాలుడు విషజ్వరంతో చనిపోయాడు. ఆసిఫాబాద్ జిల్లా గండిపేట గ్రామంలో కాశీనాథ్(32), పూజ(12) అనే ఇద్దరు వ్యక్తులు విషజ్వరాలతో మిగతా.. 2లో

కోల్‌కతా హత్యాచార ఘటనపై దేశవ్యాప్త ఆందోళన

- ప్రభుత్వ తీరుపై మండిపడుతున్న ప్రజలు
- నిందితుడిలో ఏ కోశాన కానరాని పశ్చాత్తాపం
- ఉరితీసుకున్నా ఫర్వాలేదంటూ తలబిరుసు సమాధానం

కోల్‌కతా,ఆగస్ట్12(నమస్తే ఉదయం): కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కుదిపేస్తోంది. నిందితుడిని కఠినంగా శిక్షించాలంటూ నిరసనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఈ కేసులో సంచలన విషయాలను పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో నిందితుడి గురించి పోలీసులు వివరాలు తెలిపారు. కోల్‌కతాలోని ఆర్జీకార్ మెడికల్ కళాశాలలో నిందితుడు వైద్యురాలిపై అత్యాచారానికి పాల్పడి, హత్య చేసిన అనంతరం తాను ఉండే ప్రాంతానికి తిరిగొచ్చి హాయిగా నిద్రపోయినట్లు పోలీసులు తెలిపారు. ఆ తర్వాత ఉదయం సాక్ష్యాలను చెరిపివేయడానికి తన దుస్తులపై ఉన్న రక్తపు మరకలను తుడిచి పెట్టేందుకు ఉతుక్కున్నాడని చెప్పారు. అయితే.. అతడి బూట్లపై ఉన్న రక్తపు మరకల ఆధారంగా నిందితుడిని గుర్తించినట్లు తెలిపారు. మిగతా.. 2లో

మెడికో హంతకులను వదిలేది లేదు

- ఎంతటి వారున్నా శిక్షించి తీరుతాం
- అవసరమైతే కేసు సిబిఐకి అప్పగిస్తా
- కుటుంబ సభ్యులను పరామర్శించిన సిఎం మమత

కోల్‌కతా,ఆగస్ట్12(నమస్తే ఉదయం): పశ్చిమ బెంగాల్ లో జూనియర్ మెడికో మర్డర్ పై ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ స్పందించారు. సోమవారం ఉదయం మృతురాలి ఇంటికెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించిన మమత.. కేసును వారం రోజుల్లో పరిష్కరిస్తామని చెప్పారు. ఆగస్టు 18 నాటికి పోలీసులు దర్యాప్తు పూర్తి చేయకపోతే సీబీఐకి అప్పగిస్తామని తెలిపారు. కేసులో ఎంతమంది నిందితులున్నా..వారందరినీ ఆదివారంలోగా అరెస్ట్ చేస్తామన్నారు. ఈ కేసు విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రతిపక్షాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఆమె పోలీసులకు డెడ్ లైన్ విధించారు. మరో వైపు మెడికో మర్డర్ పై ఆందోళనలు మరింత ఉధృతమవుతున్నాయి. ఖీఉ కర్ హాస్పిటల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సందీప్ ఘోష్ తన పోస్టుకు రిజైన్ చేశారు. అటు దేశ వ్యాప్తంగా పలు రకాల వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రకటించింది. హాస్పిటల్స్ జూనియర్ డాక్టర్ల భద్రతకు కేంద్రం ప్రోటోకాల్ రిలీజ్ చేయాలని ఫోర్డా డిమాండ్ చేసింది. అటు బాధిత కుటంబానికి పరిహారం చెల్లించాలని ఫోర్డా స్పష్టం చేసింది. మిగతా.. 2లో

16న నగరానికి ఉపరాష్ట్రపతి రాక

- ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష

హైదరాబాద్,ఆగస్ట్12(నమస్తే ఉదయం): ఈ నెల 16వ తేదీన భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ రాష్ట్ర పర్యటనకు వస్తున్నందున తగు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఉపరాష్ట్రపతి పర్యటనకు సంబంధించి అధికారులతో సీఎస్ సమన్వయ సమావేశం నిర్వహించి ఏర్పాట్లను సమీక్షించారు. 17వ తేదీన ఉదయం ఢిల్లీకి తిరుగు ప్రయాణం వరకు సంబంధిత విభాగాల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సి.ఎస్ ఆదేశించారు. పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్, బందోబస్త్ చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి తగిన ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. ఈ పర్యటనలో సరిపడా వైద్య సిబ్బందితో వైద్య సౌకర్యాలు కల్పించాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. భారత ఉపరాష్ట్రపతి ప్రయాణించే దారిలో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ఖీ/ః శాఖకు సూచించారు. అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని టీఎస్ఎస్‌పీడీసీఎల్ యం.డిని ఆదేశించారు. అదే విధంగా అగ్నిమాపక శాఖ విభాగం తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.



సమావేశంలో డీజీపీ జితేందర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, జీఏడీ కార్యదర్శి రఘు నందన్ రావు, ప్రొటోకాల్ డైరెక్టర్ వెంకట్ రావు, సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఎండీ ముషారఫ్ అలీ, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు, పంచాయత్ రాజ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ భారత దేశంలోనే పెద్ద బౌద్ధ స్థూపం

- భక్త రామదాసు జన్మస్థలం, పాలేరు రిజర్వాయర్
- మూడింటినీ పర్యాటక కేంద్రాలుగా మారుస్తం
- డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశం
- నేలకొండపల్లిలో మంత్రులు పొంగులేటి, జూపల్లితో కలిసి పర్యటన

ఖమ్మం,ఆగస్ట్12(నమస్తే ఉదయం): నేలకొండపల్లిలోని బౌద్ధ స్థూపం ఒకటో శతాబ్దం నాటిదని, 8 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ స్థూపం దక్షిణ భారత దేశంలోనే పెద్దదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మిగతా.. 2లో

సుప్రీంలో కవితకు దక్కని ఊరట

- మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ
- ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ
- విచారణ ఆగస్ట్ 20కి వాయిదా వేసిన ధర్మాసనం

న్యూఢిల్లీ,ఆగస్ట్12(నమస్తే ఉదయం): సుప్రీంకోర్టులో కవితకు ఊరట దక్కలేదు. ఆమెకు మధ్యతంర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం తిరస్కరించింది. ఆమె బెయిల్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది. కవిత పిటిషన్‌పై సుప్రీంకోర్టు పెద్ద ట్విస్ట్ ఇచ్చింది. ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. స్పందన తెలియజేయాలని కేంద్ర ఏజెన్సీలను కోర్టు కోరింది. తదుపరి విచారణను ఆగస్టు 20కి వాయిదా వేసింది. మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. ఈ కేసుపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ విశ్వనాథ్ ధర్మాసనం విచారణ జరిపింది.సీబీఐ, ఈడీ కేసులలో బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు తీర్పును కవిత సవాల్ చేశారు. మార్చి 15న మిగతా.. 2లో

కొరియాలో సీఎం రేవంత్ బృందం పర్యటన

- ఆటోమోటివ్ దిగ్గజం హ్యుందాయ్ సంస్థతో చర్చలు
- మెగా కారు టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత

సియోల్,ఆగస్ట్12(నమస్తే ఉదయం): దక్షిణ కొరియాకు చెందిన ప్రఖ్యాత ఆటోమోటివ్ దిగ్గజం హ్యుందాయ్ మెగా కారు టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. మోటార్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. మెగా కారు టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు ఆ సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. దీంట్లో ఆటోమేటివ్ టెస్ట్ ట్రాక్ సదుపాయంతో పాటు ఎలక్ట్రికల్ వాహనాలు సహా అత్యాధునిక టెస్ట్ కార్ల తయారీ సదుపాయం ఉండేలా ప్రణాళికలు రచిస్తోంది. హైదరాబాద్‌లో ఉన్న ఇంజినీరింగ్ కేందాన్ని విస్తరించాలని హ్యుందాయ్ తెలిపింది. భారతీయ వినియోగదారుల కోసం బెంచ్‌మార్క్ ఉత్పత్తులు, సాంకేతికత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని హ్యుందాయ్ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డి మిగతా.. 2లో

మేఘా అక్రమాలను ఎందుకు పట్టించుకోరు..?

- కాంగ్రెస్ కూడా అదే సంస్థతో అంటకాగడమెందుకు
- బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి ప్రశ్న

హైదరాబాద్,ఆగస్ట్12(నమస్తే ఉదయం): మేఘా కంపెనీ తెలంగాణలో 56 పనులు చేపడితే అందులో ఒక్కటీ పూర్తి కాలేదని, మిగతా.. 2లో

గొలుసుకట్టు చెరువులకు రక్షణ

- నాలాల ఆక్రమణల తొలగింపు
- చెరువు అడుగుల్లో భూములు కొనొద్దు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక

హైదరాబాద్,ఆగస్ట్12(నమస్తే ఉదయం): గొలుసుకట్టు చెరువులన్నీ పునరుద్ధరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. చెరువులకు నీటిని మళ్లించే నాలాలు పూడుకుపోయాయని, అవకాశవాదం వల్ల గొలుసుకట్టు చెరువులన్నీ మాయమయ్యాయని, చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో ఎవరూ స్థలాలు కొనుగోలు చేయవద్దని సూచించారు. సోమవారం రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. చెరువుల పరిరక్షణకు అందరితో కలిసి మేథోమదనం చేస్తామని, పార్కు స్థలాలు పరిరక్షించే కాలనీ సంఘాలను సమర్థిస్తామని, మిగతా.. 2లో

పంద్రాగస్ట్ వేడుకలకు గోల్కొండ కోట ముస్తాబు

- ఏర్పాట్లను పరిశీలించిన సిఎస్ శాంతికుమారి
- 15న తొలిసారి జెండా ఎగురేయనున్న సిఎం రేవంత్

హైదరాబాద్,ఆగస్ట్12(నమస్తే ఉదయం): రేవంత్ రెడ్డి పంద్రాగస్టు వేడుకలను గోల్కొండ కోటపైనే ప్రారంభిస్తారు. సీఎం హోదాలో ఆయన తొలిసారి గోల్కొండపై త్రివర్ణ పతాకం ఎగురవేయనున్నారు. అనంతరం అక్కడి నుంచి రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. తెలంగాణ ఆవిర్భావం నుంచి 2023 స్వాతంత్ర్య వేడుకల వరకు మాజీ సీఎం కేసీఆరే గోల్కొండపై జెండా ఎగురవేసేవారు. కాగా.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తొలిసారి జెండా పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. మిగతా.. 2లో

నేల ఆరోగ్యం-వరి పరిశోధన సంస్థలో వన మహోత్సవం

రాజేంద్రనగర్, ఆగస్టు12(నమస్తే ఉదయం): పచ్చదనం పెంపొందించే ఉద్దేశంతో రాజేంద్రనగర్‌లోనివరి పరిశోధన సంస్థ, నేల ఆరోగ్యం యాజమాన్య సంస్థల ఆధ్వర్యంలో సోమవారం వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు బోధనేతల సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం మంచిదన్నారు. వాతావరణ మార్పులను అధిగమించాలంటే మొక్కలు పెద్దసంఖ్యలో పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవి, డాక్టర్ ఎన్ ఆర్ జి వర్మ, డాక్టర్ కృష్ణ , డాక్టర్ చంద్రమోహన్, డాక్టర్ పవన్ చంద్రా రెడ్డి, డాక్టర్ సుక్పాల్ కుమార్, డాక్టర్ కిరణ్ బాబు, నర్సింగరావు, ఎం. రాజు, యాదయ్య, రమేష్, జహంగీర్ అంజన్ తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ వరి పరిశోధన సంస్థ, నేల ఆరోగ్య యాజమాన్య సంస్థల ఆధ్వర్యంలో వన మహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటుతున్న శాస్త్రవేత్తలు, విద్యార్థులు

రాష్ట్రంలో విద్యుత్ కోతలు

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జర చూడండి అని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా దళిత వాడ ప్రజలు గ్రామ సర్పంచ్‌తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడుతున్నారు. మాదిగలంటే ప్రభుత్వానికి ఇంత చిన్నచూపా..? అని నిలదీస్తున్నారు. బీసీ కాలనీల్లో కరెంట్ ఉంది. సర్పంచ్ కూడా మా కాలనీకి రావడం లేదు. ఇప్పటికే అధికారులను అడిగాం.. కానీ పట్టించుకోవడం లేదు.. కరెంట్ లేకపోవడంతో కాలనీలోకి పాములు వచ్చినా కనిపించడం లేదని, ఇప్పుడే ఒక పామును చంపామని దళితులు వాపోయారు.

పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం

(మొదటి పేజీ తరువాయి)

చనిపోయారు. రాష్ట్రంలో దాదాపు 3 వేల డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి. వేలాది మంది చికెన్‌గున్యా, వైరల్ ఫీవర్స్, విషజ్వరాలతో బాధపడుతున్నారు. హాస్పిటల్స్‌లో మెడిసిన్స్ లేవు. పసికందులను కుక్కలు పీక్కుతింటున్నాయి. ప్రజలు చాలా ఇబ్బంది పడుతూ విలవిలలాడి పోతున్నారని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. పల్లెల్లో పారిశుద్ధ్యం పడకేసింది. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు విషాహారం తిని తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. గురుకులాలకు సంబంధించిన వార్త లేకుండా పేపర్లు రావడం లేదు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ గురుకులాల్లో సమస్యలు నిత్యకృత్యమయ్యాయి. మా హయాంలో ఏడాదికి ఒకసారి ఏదైనా జరిగితే ఈ కాంగ్రెసోళ్లు రాద్దాంతం చేసేవారు.

గురుకుల పిల్లలు అనారోగ్యానికి తీవ్ర అస్వస్థతకు గురవుతూ హాస్పిటల్‌లో చేరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కారం మెతుకుల ఆహారాన్ని పిల్లలు తింటున్నారు. మొత్తానికి తెలంగాణలో పాలన పడకేసింది. మార్కులు, స్కోరింగ్‌లు, బ్రేకింగ్‌లు, గోబెల్స్ ప్రచారాలు, దుష్ప్రచారాల మీద దృష్టి పెట్టారు. పబ్లిసిటీ స్టంట్స్ మానండి.. పరిపాలన మీద దృష్టి పెంట్టండి అని కోరుతున్నాను. పరిపాలన మీద దృష్టి పెడితే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారు. రాష్ట్రంలో విషజ్వరాలు నమోదు కావు అని హరీశ్‌రావు తెలిపారు.

దక్షిణ భారత దేశంలోనే పెద్ద బౌద్ధ స్థూపం

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం ఆయన మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ రఘురామిరెడ్డితో కలిసి బౌద్ధస్థూపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ బుద్ధిస్ట్ మ్యూజియం ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు. అండర్ గ్రౌండ్లో ఆనాటికి సంబంధించిన శిలలు ఉన్నాయన్నారు. బౌద్ధ స్థూపాన్ని ఇండియాలనే ది బెస్ట్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. అభివృద్ధి కి కావలసిన నిధులు మంజూరు చేస్తామని అన్నారు. ఇందుకోసం డీపీఆర్ సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. నేలకొండ పల్లికి మరో ప్రత్యేకత ఉందని, భక్తరామదాసు జన్మస్థలమని దానిని మరింత అభివృద్ధి చేస్తామని, కాంగ్రెస్ హయాంలో నిర్మించిన పాలేరు రిజర్వాయర్ కూడా ప్రత్యేకత అని ఈ మూడింటిని అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటకులను విశేషంగా ఆకర్షిం చవచ్చన్నారు. తమ ప్రభుత్వం పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. ఇప్పటికే అంతర్జాతీయ స్థాయి పర్యటకులను నేల కొండపల్లి ఆకర్షిస్తోందని, ఇంకా ఎక్కువ మంది ఈ కేంద్రాలను సంద ర్శించేలా వసతులు మెరుగుపరచాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

గొలుసుకట్టు చెరువులకు రక్షణ

(మొదటి పేజీ తరువాయి)

పార్కు స్థలాల్లో ఫెన్సింగ్ వేసేందుకు కాలనీ సంఘాలు సహకరిస్తున్నామని, బస్తీ వాసుల మెరుగైన జీవన ప్రమాణాలు పెరగాలని, నందగిరి హిల్స్ సొసైటీతో మాకు ఎలాంటి ఒప్పందం లేదని, చందానగర్‌లో గతేడాది బఫర్ జోన్‌లో నిర్మాణాలకు అనుమతులిచ్చారని, ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తే హైడ్రా చర్యలు తప్పవని రంగనాథ్ హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో మెరుగైన ఫలితాలు చూస్తారని, బఫర్ జోన్, ఎఫ్‌టిఎల్ పరిధిలో నిర్మాణాలు కట్టాలంటే భయపడే స్థితికి తీసుకొస్తామని హెచ్చరించారు.

అక్రమంగా అనుమతులు ఇచ్చే అధికారులపై విచారణ చేసి ప్రభుత్వానికి వివరిస్తామన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో చెరువులు, కుంటలు అన్నీ కలిపి 400కిపైగా ఉన్నాయని, హైడ్రా చెరువలను ప్రధానంగా తీసుకుందని, ఎన్ఆర్ఎస్‌సి నివేదిక ప్రకారం 44 ఏళ్లలో చాలా చెరువు కనుమరుగు అయ్యాయని, చాలా చెరువులు 60 శాతం, కొన్ని 80 శాతం అక్రమణలకు గురయ్యాయని, దీంతో చెరువుల పరిధిలోని ఆక్రమణలను గుర్తిస్తున్నామని, చెరువల ఆక్రమణలను అడ్డుకోకపోతే హైదరాబాద్ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోందని రంగనాథ్ పేర్కొన్నారు. త్వరలోనే హైడ్రాకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సిబ్బందిని సమకూరుస్తుందని, హైడ్రాకు త్వరలోనే ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఉంటుందని, ప్రజల నుంచి హైడ్రాకు వందలాది ఫిర్యాదులు వస్తున్నాయని వివరించారు. 2500 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో హైడ్రా పరిధిలో ఉందని, దశల వారీగా హైడ్రా పని చేస్తుందని తెలియజేశారు. తొలి దశలో ఆక్రమణలను అడ్డుకోవడం హైడ్రా చేసే పని అని, రెండోదశలో ఆక్రమించి నిర్మించిన భవనాలపై చర్యలు, అనుమతుల నిరాకరణ ఉంటుందని, మూడో దశలో చెరువుల పూడిక తీసి వాన నీటిని మళ్లించి పునర్జీవనం కల్పించడం జరుగుతుందని ఆయన వివరణ ఇచ్చారు.

సుప్రీంలో కవితకు దక్కని ఊరట

(మొదటి పేజీ తరువాయి)

కవితను ఈడీ అరెస్టు చేయగా.. ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. ఇక కవిత తరుపున న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. 5 నెలల నుంచి ఆమె జైల్లో ఉన్నారు. 463 మంది సాక్షులను విచారించామని ధర్మాసనం పేర్కొంది. కాగా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తిహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్‌పై ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే కవితకు ట్రయల్ కోర్టు, ఢిల్లీ హై కోర్టు బెయిల్ నిరాకరించాయి. దీంతో ఆమె ఆశలన్నీ సుప్రీంకోర్టు పైనే పెట్టుకున్నారు. ఇవాళ తనకు బెయిల్ వస్తుందని ఆమె భావించినట్టు సమాచారం. తనపై ఈడీ, సీబీఐలు నమోదు చేసిన కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత ఈ నెల 8న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనకు బెయిల్ ఇవ్వడానికి నిరాకరిస్తూ ఢిల్లీ హైకోర్టు జూలై 1న ఇచ్చిన తీర్పును సవాల్ చేశారు. సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్(క్రిమినల్) దాఖలు చేశారు. అక్కడ కూడా వాయిదా పడింది. ఇక బెయిల్ కోసం మరో వారం పాటు కవిత వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొంది. అప్పుడైనా బెయిల్ వస్తుందో రాదో వేచిచూడాల్సి ఉంది.

ప్రస్తుతం కవిత తీహార్ జైల్లో ఉన్నారు. ఆమెను బయటకు తీసుకొచ్చేందుకు ఆమె కుటుంబం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే ఆమె సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఇటీవలే ఢిల్లీకి వెళ్లారు. ఆ సమయంలో వారిద్దరూ కవితకు బెయిల్ అంశంపై చర్చించారని జోరుగా ప్రచారం సాగింది. ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ కోర్టులో నిరాశే ఎదురవ్వడం గమనార్హం.ఢిల్లీ హైకోర్టులో ఢిల్లీ మద్యం పాలసీ కేసులో దర్యాప్తు సంస్థలు దాఖలు చేసిన చార్జ్‌షీట్‌లో 50 మందిని నిందితులుగా పేర్కొన్నాయని... అందులో కవిత మాత్రమే మహిళ అని ఆమె తరుపు సీనియర్ న్యాయవాదులు గతంలో ఢిల్లీ హైకోర్టులో వాదించారు. మహిళలకు కొన్ని ప్రత్యేక వెసులుబాట్లను చట్టాలు కల్పించాయని తెలిపారు. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని కవితకు బెయిల్ ఇవ్వాలన్నారు. ఈ నేపథ్యంలో దర్యాప్తు సంస్థల తీరును ఆమె తరుపు న్యాయవాది తప్పుబట్టారు.

కవిత విషయంలో దర్యాప్తు సంస్థలు మొదటి నుంచీ చట్టాలను ఉల్లంఘిస్తూనే ఉన్నాయని.. అరెస్టు సమయంలో కనీస నిబంధనలు పాటించలేదని.. మహిళలకు ప్రత్యేక రక్షణలు ఉన్నాయని వాటి కింద కవితకు బెయిల్ ఇవ్వాలని కవిత తరపున సీనియర్ న్యాయవాదులు వినిపించిన వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు.

కొరియాలో సీఎం రేవంత్ బృందం పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

బృందానికి తెలిపారు. హ్యుందాయ్ మోటార్ కంపెనీ తన అనుబంధ సంస్థ హెచ్ఎంఐఈ ద్వారా తెలంగాణలో కార్ టెస్టింగ్ సదుపాయం నెలకొల్పేందుకు పెట్టుబడులు పెట్టేందుకు ప్రణాళిక చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పారిశ్రామిక స్నేహపూర్వక విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఆటంకాలు లేని అనుమతుల వ్యవస్థతో తెలంగాణలో వ్యాపారం చేసేందుకు హెచ్ఎం ఐఈ వంటి అత్యుత్తమ కంపెనీలు ముందుకు వస్తున్నాయన్నారు. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగానూ భారీగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహద పడుతుందని తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా అమెరికాలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి బృందం ప్రస్తుతం కొరియాకు చేరుకొని అక్కడ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇకపోతే వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు కొరియన్ సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి. కొరియా పర్యటనలో భాగంగా బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి.. వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టాలని కోరారు. టెక్స్‌టైల్ రంగం విస్తృతికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కార్యాచరణ స్థానిక కంపెనీలతో పాటు ప్రపంచస్థాయి కంపెనీలకు అనుకూలంగా ఉందని సీఎం తెలిపారు. యంగాన్ కార్పొరేషన్, కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీస్ సహా 25 అగ్రశ్రేణి టెక్స్‌టైల్ కంపెనీల అధినేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం రేవంత్‌రెడ్డి వారికి వివరించారు. సీఎం పిలుపునకు కొరియా టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలంగా స్పందించింది. అంతకముందు కొరియాలోని అతిపెద్ద పారిశ్రామిక వ్యవస్థల్లో ఒకటైన ఎల్.ఎస్. గ్రూపు ఛైర్మన్‌తో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. ప్రఖ్యాత ఎల్‌జీ గ్రూపు వ్యవస్థాపకులైన ఎల్.ఎస. గ్రూపు కుటుంబాన్ని కలవడంతోనే కొరియా పర్యటన ప్రారంభం కావడంపై సీఎం హర్షం తెలిపారు. ఎలక్ట్రిక్ కేబుల్స్, బ్యాటరీల తయారీ, గ్యాస్, ఎనర్జీ తదితర రంగాల్లో పెట్టుబడుల విస్తరణకు ఎల్ఎస్ గ్రూపు ఆసక్తి కనబరుస్తోంది.

సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన ముగించుకున్నారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు దక్షిణ కొరియాలోని సియోల్ చేరుకున్న ఆయన.. వివిధ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు.. ఇందులో భాగంగా ఆయన ఎల్ఎస్ (ఎల్‌జీ) గ్రూప్ ఛైర్మన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో విద్యుత్ కేబుల్, గ్యాస్, ఇంధన,

బ్యాటరీల ఉత్పత్తిలో పెట్టుబడులపై చర్చించారు. త్వరలో తెలంగాణలో పర్యటించేందుకు ఎల్ఎస్ గ్రూప్ బృందం అంగీకరించింది. మరోవైపు కొరియా టెక్స్‌టైల్ పరిశ్రమ సమాఖ్యతో సీఎం రేవంత్‌రెడ్డి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కుకు కొరియా పెట్టుబడులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఎనిమిది రోజుల పాటు అమెరికాలో సీఎం జరిపిన పర్యటన విజయవంతమైందని తెలంగాణ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. సీఎం నిర్వహించిన సమీక్ష సమావేశాల ఫలితంగా.. 19 కంపెనీల ప్రతినిధులు తెలంగాణలో రూ.31,532 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చినట్లు పేర్కొంది. రాష్ట్ర ప్రతినిధి బృందం అమెరికాలో దాదాపు 50కి పైగా వాణిజ్య సంస్థలతో సమావేశమైందని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, విద్యుత్ వాహనాలు, డేటా సెంటర్లు, ఐటీ, ఎలక్ట్రానిక్ రంగాల్లో పెట్టుబడులు పెట్టే దిశగా పలు సంస్థలు సంసిద్ధత వ్యక్తం చేశాయని తెలిపింది.

కోల్‌కతా హత్యాచార ఘటనపై దేశవ్యాప్త ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

పౌర వాలంటీర్ అయిన నిందితుడికి ఈ ఆస్పత్రితో ఎలాంటి సంబంధం లేదని.. అప్పుడప్పుడు ఇక్కడికి వస్తాడని విచారణలో తేలినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన అనంతరం సిటీ పోలీసు కమిషనర్ వినీత్ గోయల్ మెడికల్ కళాశాలను రెండో రోజు పరిశీలించారు. నిరసనకు దిగిన వైద్యులతో సమావేశమయ్యారు. విచారణ పారదర్శకంగా జరుగుతోందని.. ఈ కేసులో ఎలాంటి వదంతులను వ్యాపింపజేయవద్దని కోరారు. ఈ కేసులో ఇంకెవరి ప్రమేయమైనా ఉందా..? అన్న ప్రశ్నకు స్పందిస్తూ.. ఇప్పటి వరకూ అలాంటి ఆధారాలు లభించలేదని.. బాధితురాలి తుది పోస్టుమార్టమ్ నివేదిక కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. తమ దర్యాప్తులో లభించిన ఆధారాలతో నివేదికను పోల్చి చూడాల్సి ఉంటుందని వెల్లడించారు. ప్రాథమిక పోస్ట్‌మార్టమ్ నివేదిక ప్రకారం.. బాధితురాలి కళ్లు, నోరు, అంతర్గత అవయవాల నుంచి రక్తస్రావం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఇతర భాగాల్లో కూడా గాయాలు ఉన్నట్లు తేలింది. అయితే.. వైద్యురాలిని మొదట హత్య చేసి.. ఆ తర్వాత నిందితుడు అత్యాచారానికి పాల్పడి ఉంటాడని మరో పోలీసు అధికారి వెల్లడించారు. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకూ పనిచేసిన సిబ్బందిని విచారించినట్లు.. సీసీ టీవీ దృశ్యాలను పరిశీలించినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేపట్టినట్లు వివరించారు. నిరసనకు దిగిన జూనియర్ డాక్టర్లతో చర్చలు చేపట్టామని.. వారి డిమాండ్ మేరకు ఓ పోలీస్ అధికారిపై చర్యలు తీసుకున్నట్లు పోలీసు కమిషనర్ వెల్లడించారు. ఈ కేసు విషయంలో పోలీసులు ఎలాంటి విషయాలను దాచడం లేదని తెలిపారు. మరోవైపు జూనియర్ వైద్యులు తమ డిమాండ్లు పూర్తిగా నెరవేరే వరకూ నిరసనను కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

నిందితుడు సంజయ్ రాయ్ దర్యాప్తు సమయంలో ఎటువంటి పశ్చాత్తాపం వ్యక్తం చేయకపోగా.. తనను ఉరి తీయాలనుకుంటే తీసుకోవాలంటూ.. ఎదురుచెప్పినట్లు పోలీసులు చెబుతున్నారు. అతడి ఫోన్ నిండా అశ్లీల వీడియోలు ఉన్నట్లు తెలుస్తోంది. అతడికి ఇప్పటికే నాలుగు పెళ్లిళ్లు జరిగినట్లు సమాచారం. ఈ ఘటన చోటుచేసుకునే ముందు మృతురాలి గురించి పలు విషయాలను తోటి సిబ్బంది తెలిపారు. గురువారం రాత్రి విధుల్లోకి వచ్చిన ఆమె.. ఒలింపిక్స్ పోటీలను వీక్షించినట్లు చెప్పారు. ఈ ఘటన చోటుచేసుకోవడానికి కొన్ని గంటల ముందు నీరజ్ చోప్రా జావెలిన్ త్రో ÷నైల్‌ను ఆమె వీక్షించినట్లు తెలిపారు. తన తోటి సిబ్బందితో కలిసి డిన్నర్ చేసి.. ఆ తర్వాత తల్లికి ఫోన్ చేసి మాట్లాడినట్లు వివరించారు. ఆ తర్వాత ఆమె సెమినార్ హాల్‌లో చదువుకునేందుకు వెళ్లిపోయిందని పేర్కొన్నారు. మరోవైపు ఈ కేసు రాజకీయ రంగు పులుము కోవడంతో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఆదివారం లోగా కోల్‌కతా పోలీసులు కేసును పరిష్కరించలేకపోతే.. దీన్ని సీబీఐకి అప్పగిస్తామన్నారు. ఈ ఘటనపై ప్రతిపక్ష భాజపా నుంచి తీవ్ర విమర్శలు ఎదురవుతున్న వేళ దీదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

పాఠశాలల్లో విద్యార్థులను చదువు గురించి ప్రశ్నిస్తున్న ఎంఈఓ శంకర్ రాథోడ్

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎం.ఈ.ఓ. శంకర్ రాథోడ్

పాఠశాలలను తనిఖీ చేసిన ఎం.ఈ.ఓ. శంకర్ రాథోడ్

రాజేంద్రనగర్, ఆగస్టు12(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ లోని ఐదు పాఠశాలను మండల విద్యాధికారి కె. శంకర్ రాథోడ్ సోమవారం తనిఖీ చేశారు. నేతాజీ నగర్ , శ్రీరామ్ నగర్ కాలనీ, మధుబన్ కాలనీ, పద్మశాలి పురం , గణేష్ నగర్ పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వబడుతుందని, నేర్చుకున్న అంశాలను తూచా తప్పకుండా ప్రతి పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన చేయవలసిందిగా ఈ సమావేశమందు తెలియ చేశారు.

నల్ల పోచమ్మ అమ్మవారి చల్లనిచూపు తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఉండాలి

తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్

కూకట్‌పల్లి, ఆగస్టు 12 (నమస్తే ఉదయం): శ్రావణ మాసంలో వచ్చే సీజనల్ వ్యాధుల నుంచి తమను కాపాడి కుటుంబాన్ని చల్లగా చూడు తల్లి అంటూ తరతరాలుగా తెలంగాణ ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారికి సమర్పించేది భోనమని తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యుఐ ప్రధాన కార్యదర్శి,129 సూరారం డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గొల్ల జాన్ అన్నారు. మాజీ ఎమ్మెల్సీ, ముధిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముధిరాజ్ బాచుపల్లి లో నిర్వహించిన నల్ల పోచమ్మ అమ్మవారి బోనాల కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి తోపాటు గొల్ల జాన్ ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి చల్లనిచూపు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ ప్రధాన కార్యదర్శి గొల్లజాన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో కోలన్ రాజశేఖర్ రెడ్డి, కాసాని వీరేష్ ముధిరాజ్, ధనరాజ్ యాదవ్, కాసాని సుధాకర్ ముధిరాజ్, కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కోలన్ గోపాల్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ హెల్త్ డైరెక్టర్ డా. గడల శ్రీనివాస్ రావు వీఆర్ఎస్

అభ్యర్థనకు అంగీకరించిన ప్రభుత్వం

హైదరాబాద్,ఆగస్ట్12(నమస్తే ఉదయం): మాజీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాస్ రావు వీఆర్ఎస్‌ను ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు హెల్త్ సెక్రటరీ క్రిస్టినా చొంగ్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 8న ఇచ్చిన ఉత్తర్వులు సోమవారం వెలుగులోకి వచ్చాయి. శ్రీనివాస్ రావు వీఆర్ఎస్ ఆమోదానికి సంబంధించిన ఉత్తర్వులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మాజీ డీపీహెచ్ గడల శ్రీనివాసరావును ప్రభుత్వం జులై 27న బదిలీ చేసిన సంగతి తెలిసిందే. పబ్లిక్ హెల్త్ విభాగంలో జాయింట్ డైరెక్టర్ క్యాడర్‌లో ఉన్న ఆయనను మహబూబాబాద్ అడిషనల్ డిస్ట్రిక్ట్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ (ఏడీపీహెచ్‌వో)గా నియమించింది. మరో ముగ్గురు ఏడీపీహెచ్‌వోలను కూడా బదిలీ చేస్తూ హెల్త్ సెక్రటరీ క్రిస్టినా చొంగ్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 27న మహబూబాబాద్ అడిషనల్ డిస్ట్రిక్ట్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్‌గా గడల శ్రీనివాస్ రావును ప్రభుత్వం నియమించింది. కానీ ఆయన లాంగ్ లీవ్‌లో ఉండడంతో జాయిన్ అవ్వలేదు. ఇన్‌ఛార్జి డీహెచ్ పోస్టు నుంచి తప్పుకున్నాక ఆయన లాంగ్ లీవ్‌లోనే ఉన్నారు. గడల శ్రీనివాసరావు వీఆర్ఎస్‌కు రెండుసార్లు దరఖాస్తు చేయగా, తాజాగా ఆయన వీఆర్ఎస్‌ను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

పంద్రాగస్ట్ వేడుకలకు గోల్కొండ కోట ముస్తాబు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి 8 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాలు వివరిస్తూనే.. గత బీఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలను ఎత్తిచూపుతూ ప్రసంగం సాగనుంది. ముఖ్యమంత్రి సహా, ప్రముఖులు గోల్కొండ కోటకు తరలిరానుండటంతో ఏర్పాట్లను సీఎస్ శాంతకుమారి సోమవారం పరిశీలించారు.

అమెరికా పర్యటన ముగించుకుని వచ్చి గోల్కొండలో ఏర్పాట్లను ఆమె పర్యవేక్షించారు. వర్షం కురిస్తే.. వేడుకలకు హాజరయ్యేవారు తడవకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. వీఐపీలు రానున్న నేపథ్యంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా బందోబస్తు, ట్రాఫిక్ ఏర్పాట్లు, పార్కింగ్ పై దృష్టి సారించాలని పోలీసులను ఆమె ఆదేశించారు. కాగా.. ఈ స్వాతంత్ర్య వేడుకల్లో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఓ వైపు సీఎస్ ఆదేశాలతో అధికారులు పరుగులు పెడుతుంటే.. అదే స్థాయిలో గోల్కొండ కోట ముస్తాబవుతోంది. ఏటా రాష్ట్ర ప్రభుత్వం గోల్కొండలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. జెండా వందనం చేసేందుకు ముఖ్యమంత్రి, మంత్రులు రానున్న నేపథ్యంలో అనేక భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రముఖుల ముందు నిర్వహించే పరేడ్‌కి సంబంధించి రిహార్సల్స్ కూడా జరుగుతున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు, ఈ పరేడ్ స్వాతంత్ర్య వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

మేఘా అక్రమాలను ఎందుకు పట్టించుకోరు..?

(మొదటి పేజీ తరువాయి)

సుంకిశాల రిటర్నింగ్ వాల్ కూలితే ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేని బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి ప్రశ్నించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర ఆయన మీడియాతో మాట్లాడారు. పనుల్లో నాణ్యత లోపిస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే కాంట్రాక్టు సంస్థతో ఎందుకు పనులు చేయిస్తున్నదంటూ ప్రశ్నించారు.మేఘా సంస్థ కేరళలో చేసిన పనుల్లోనూ నాణ్యత ప్రమాణాలు పాటించలేదని కేంద్రం షోకాజ్ నోటీసులు జారీ చేసిందని చెప్పారు. ఇంత జరుగుతున్నా ఆ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నోటీసులు జారీ చేయడం లేదని ప్రశ్నించారు. మేఘా చేసిన పనులను ఎందుకు పబ్లిక్ డొమయిన్లో పెట్టడం లేదన్నారు. కూలిపోయిన కాళేశ్వరం, సుంకిశాల పనులను మేఘాతోనే మళ్లీ చేయించాలని డిమాండ్ చేశారు. మహారాష్ట్ర, జార్ఖండ్ లలో త్వరలో జరగబోయే ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీకి మేఘా కంపెనీ నిధులు సమ

ప్రజల నుంచి తెలుసుకున్న సమస్యలు వెంటనే పరిష్కరిస్తాం: ఎస్పీ శ్రీనివాసరావు

- ఎస్పీ ప్రజావాణికి 13 ఫిర్యాదులు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12(నమస్తే ఉదయం): శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికై, బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు పోలీసు శాఖ పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అన్నారు.

ప్రజావాణినీ పురస్కరించుకొని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు.బాధితులతో నేరుగా

ప్రజల నుండి సమస్యలు వింటున్న ఎస్పీ శ్రీనివాస్‌రావు

మాట్లాడుతూ వారి సమస్యలను ఓపికగా విని పిర్యాదుల పరిష్కరానికి ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ, పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలు ఇతరుల చేత ఎలాంటి వేధింపులకు గురైన వెంటనే డయల్ -100 లేదా పోలీస్ వారిని సంప్రదించాలని ఎస్పీ సూచించారు. ప్రజావాణికి 13 ఫిర్యాదుల అందగా వాటిలో భూ వివాదాలకు సంబంధించి -04 పిర్యాదులు, గొడవలకు సంబంధించి -01 పిర్యాదులు.

ప్లాట్స్ కబ్జాకు సంభందించి -02, భార్య & భర్తల మధ్య గొడవకు సంబందించి -01, చిట్టి డబ్బులు ఇవ్వడం లేదనీ-01, సైబర్ క్రైమ్ కు సంబంధించి -01, ఇతర అంశాలకు సంబంధించి-03 పిర్యాదులు అందాయని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు .

జిల్లా కేంద్రంలో కారు బీభత్సం

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12(నమస్తే ఉదయం): జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ చౌరస్తా సమీపంలో సోమవారం సాయంత్రం ఓ కారు బీభత్సం సృష్టించింది. మారుతీ సుజుకీ ఆల్టో వాహనం వేగంగా వచ్చి రెండు ద్విచక్ర వాహనాలను

ఢీకొట్టింది. ఈ ఘటనలో ఓ వ్యక్తి గాయపడ్డాడు. సమాచారం అందుకున్న గద్వాల ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అయితే, ప్రమాదం సమయంలో కారు నడుపుతున్న వ్యక్తి బ్రేక్ కు బదులు ఎక్స్ లేటర్ నొక్కడంతో కారు అదుపులోకి రాక ద్విచక్ర వాహనాలను ఢీ కొట్టిందని డ్రైవర్ పేర్కొన్నాడు. ర్యాష్ డ్రైవింగ్ కారణంగా ప్రమాదం జరిగినట్లు స్థానికులు అనుమానిస్తున్నారు.

శ్రీ లక్ష్మీనగర్‌లో కొత్త డ్రైనేజీ పైప్లైన్ ఏర్పాటు చేయండి

ఉప్పల్, ఆగస్టు12(నమస్తే ఉదయం): ఉప్పల్ నియోజకవర్గంలోని శ్రీ లక్ష్మీ నగర్ లో క్రొత్త డ్రైనేజ్ లైన్ ఏర్పాటు చేయాలని కాలనీ వా సులు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్

జలమండలి ఎండి అశోక్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న శ్రీ లక్ష్మీ నగర్ కాలనీవాసులు

రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. సోమవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డితో కలిసి కాలనీ ప్రతినిధులు తమ కాలనీలో భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పూర్తిగా పాడైందని దీంతో తరచుగా డ్రైనేజీ రోడ్లపై పొంగిపొర్లుతూ ఇబ్బందులకు గురవుతున్నామని జలమండలి ఎండి అశోక్ రెడ్డి కి వివరించారు.శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ లో డ్రైనేజ్ లైన్ మంజూరి చేయాలని కాలనీ అధ్యక్షులు బి నాగేశ్వర్ రావు , కమిటి సభ్యులు సుధాకర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, నారాయణ, మధుకర్‌లతో కలసి వినతి పత్రం అందజేశారు . అందుకు జలమండలి ఎండి అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించి క్షేత్రస్థాయిలో సమస్యను పరిశీలించి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని కాలనీవాసులు తెలిపారు.

బ్యాడ్మింటన్‌లో ప్రతిభ చాటిన బీట్కూరి రిషిత, రోహన్

రాజేంద్రనగర్, ఆగస్ట్ 12(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్గూడా చెందిన బ్యాడ్మింటన్ లో ప్రతిభ చాటిన బీట్కూరి రిషిత, రోహన్ అండర్ 15 బ్యాట్మెంటన్ పోటీల్లో ప్రతిభ చాటారు. బ్యాడ్మింటన్ లో ప్రతిభ చాటిన చిన్నారులకు సెవెన్ స్టార్ స్పోర్ట్స్ అకాడమీ ప్రతినిధి అనిల్ శర్మ షీల్డ్ లను అందజేశారు. ఈ పోటీలలో 150 చిన్నారులు పాల్గొన్నారు. అండర్ 11 కేటగిరి అండర్ 13,అండర్ 15, అండర్ 17, అండర్ 19 కేటగిరిస్ పాల్గొన్నారు. అండర్ 17 బాయ్స్ విన్నర్స్ శ్రీవర్ధన్,సంతోష్ రన్నర్స్. బీట్కూరి రోహన్ @ ఆంటోని అండర్ 15 విన్నర్, అండర్ 17 బాలికల పోటీలలో బీట్కూరి రిషిత ప్రతిభ చాటారు.

చెరువుల నుండి అక్రమంగా తరలిస్తున్న మట్టి రవాణాను నియంత్రించాలి

జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన ఐజ మత్స్యకార సంఘం

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12(నమస్తే ఉదయం): భారత్ మాల రోడ్డు నిర్మాణంలో భాగంగా జిల్లాలో నిర్మిస్తున్న ఆరు వరుసల రోడ్డు నిర్మాణానికి ఐజ మండలం బింగిదొడ్డి గ్రామ చెరువు నుండి కాంట్రాక్టర్లు అక్రమంగా తరలిస్తున్న మట్టి రవాణాను నియంత్రించాలని ఐజ మండల కేంద్రానికి చెందిన మత్స్యకార సంఘం నాయకులు కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలిఆచారి, ఆర్డీఎస్ మాజీ నీటి సంఘం అధ్యక్షులు తనగల సీతారామ రెడ్డి, అడ్వకేట్ మధు కుమార్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా మాస్టర్ షేక్షావలి ఆచారి మరియు మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు దరిశెల్లి మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాలుగా భారత్ మాల సిక్స్ లైన్ కాంట్రాక్టర్లు ఎలాంటి అనుమతులు పొందకుండా బింగి దొడ్డి చెరువులో నుండి ఒంద్రు మట్టిని తొలగించి 50 అడుగుల లోతుల్లో మొరము త్రవ్వి సిక్స్ లైన్ రోడ్డుకు అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. ఇట్టి విషయంపై సంబంధిత ఇరిగేషన్, మైనింగ్ అధికారులను సంప్రదిస్తే ఎలాంటి అనుమతులు పొందలేదని అధికారులు చెప్పారన్నారు. 1984 నుండి బింగిదొడ్డి చెరువులో ఐజ పట్టణానికి చెందిన మత్స్యకారులు చేప పిల్లలను వదిలి వాటిని పెంచి చిరు వ్యాపారంతో కుటుంబాలను నడుపుకునేవారన్నారు. భారత్ మాల కాంట్రాక్టర్లు 50 అడుగుల లోతు మట్టిని తీయడంతో చేపలను వదిలే అవకాశం లేక దాదాపు 500 కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ కాకతీయ చట్టం కింద మూడు అడుగుల లోతు కంటే ఎక్కువ తీయకూడని అవకాశం ఉంటది కానీ దాదాపు 50 అడుగుల లోతుల్లో మట్టిని తీసి అక్రమ చర్యలకు పాల్పడుతున్నారని భారత్ మాల కాంట్రాక్టర్లపై విరుచుకుపడ్డారు.

కాంట్రాక్టర్లు లక్షల మెట్రిక్ టన్నుల మట్టిని అక్రమంగా తరలించారని అదేవిధంగా వడ్డేపల్లి మండలం తనగల గట్టు విషయంలోనూ తక్కువ పరిమిషన్ తీసుకొని వేల టన్నుల మెట్రిక్ టన్నుల మట్టిని తరలించి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్లపై అధికారులు చర్యలు చేపట్టి రోడ్డున పడ్డ 500 మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వయనాడు బాధితులకు అండగా విరాళాల సేకరణ

గద్వాల,ఆగస్టు12(నమస్తే ఉదయం): కేరళ రాష్ట్రంలోని వయనాడు జిల్లాలో విరిగిపడిన కొండ చరియలు, వరదల వల్ల నష్టపోయిన కేరళ విద్యార్థి లోకానికి ప్రజానీకానికి అండగా భారత విద్యార్థి ఫెడరేషన్ (SFI) ఆధ్వర్యంలో సోమవారం గద్వాల పట్టణంలోని పలు విద్యాసంస్థల విద్యార్థుల నుండి విరాళాలను సేకరించారు.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ కిరణ్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో ప్రకృతి విపత్తు కారణంగా 400 మందికి పైగా మృతి చెందారని అందులో విద్యార్థులు కూడా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థలు వరదలలో కొట్టుకపోయాయని అన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుండే సేవ భావాన్ని అలవర్చుకొని కష్టాల్లో ఉన్న సాటి మనుషులకు సహాయం అందించే సుగుణాన్ని పెంపొందికోవాలని అన్నారు విద్యారంగంలో అగ్రగామిగా ఉన్న కేరళ ప్రభుత్వానికి అక్కడ విద్యాసంస్థల పునర్నిర్మాణానికి విద్యార్థులుగా తమ వంతు సహాయం చేయాలని కోరారు. విద్యార్థులుగా మనం పంపే ప్రతి రూపాయి అక్కడి పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ ఆపద సమయంలో కేరళ విద్యార్థులకు అండగా ఎస్ఎఫ్ఐగా విద్యార్థుల నుండి స్వచ్ఛంద విరాళాలను స్వీకరిస్తున్నామని తెలిపారు.

మొత్తం రూ.14,782 విరాళాలు విద్యార్థులు అందజేశారని అత్యధికంగా బెటర్ లైఫ్ మోడల్ స్కూల్ విద్యార్థులు 3,771 రూపాయలు కాకతీయ పాఠశాల విద్యార్థులు 3,000 రూపాయలు అందజేసారని ఈ నగదు మొత్తాన్ని కేరళ రాష్ట్రంలోని విద్యార్థి ప్రభుత్వానికి పంపుతామని అన్నారు. స్వచ్ఛందంగా స్పందించి విరాళాలు అందించిన విద్యార్థులకు యాజమాన్యాలకు జిల్లా కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థులు రాకేష్, దామోదర్, వినోద్ కుమార్, శివకుమార్, రూపేష్, సలీం తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు

పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12(నమస్తే ఉదయం): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వేడుకలు నిర్వహించనున్నందున అందుకు అనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు.

అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు.

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, వ్యవసాయ, స్త్రీ శిశు సంక్షేమం, తదితర శాఖల పనితీరును చాటేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్‌ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్తమ ఉద్యోగుల ఎంపిక కోసం శాఖల వారీగా ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రావు, ఆర్డీఓ రాంచందర్, అడిషనల్ ఎస్పీ గుణశేఖర్, ఏఓ వీరభద్రప్ప, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

గాంధీభవన్‌లో ఘనంగా సద్భావన యాత్ర

హైదరాబాద్, ఆగస్టు12(నమస్తే ఉదయం): రాజీవ్ జ్యోతి సద్భావన యాత్ర గాంధీభవన్‌కు చేరుకుంది. సద్భావనజ్యోతి యాత్రను చైర్మన్ సామేలు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు, మాజీ ఎంపీ హనుమంతరావు ఆధ్వర్యంలో రాజీవ్ జ్యోతి సద్భావన యాత్ర ఆగస్టు 9 2024 న శ్రీ పెరంబాదూర్ నుండి తెలంగాణ స్టేట్ గాంధీభవనకు చేరుకుంది, మన రాష్ట్రంలో రాజీవ్ జ్యోతి సద్భావన యాత్ర విజయవంతం చేయడానికి మహిళా కాంగ్రెస్ బృందం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించడం జరిగింది. ఈ సద్భావన జ్యోతి యాత్ర ఆగస్టు 19న ఢిల్లీకి చేరుకుంటుంది. ఈనెల 20వ తారీఖున రాజీవ్ గాంధీ సమాధి ఢిల్లీ లో జరగనున్న ముగింపు సభకు తెలంగాణ మహిళా

కాంగ్రెస్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో మహిళ నాయకు రాలు కార్యకర్తలు తరలి రావాలని సునీతా రావు కోరారు. రాజీవ్ గాంధీ చేపట్టిన టెక్నాలజీ 21 సంవత్సరం నుండి 18 సంవత్సరాల వరకు ఓటు హక్కు కల్పించడం 50% రిజర్వేషన్ కొత్త కొత్త టెక్నాలజీ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సదాలక్ష్మి, డి ఝాన్, పి కవిత, శంభు ఉషశ్రీ, నిర్మల రెడ్డి, రజిత ,సుభాషిని, అమృత, శ్రీలత రమాదేవి, ఉమారాణి, కృపా రెడ్డి, స్టేట్ ఆఫీసు బేరర్స్, బ్లాక్ ప్రెసిడెంట్లు ,డివిజన్ ప్రెసిడెంట్లు, మండల అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు,

అంగన్వాడి కేంద్రానికి వాటర్ బబుల్స్ అందజేస్తున్న దాతలు

అంగన్వాడి కేంద్రానికి
దాతల సహకారం

రాజేంద్ర నగర్,ఆగస్టు12(నమస్తే ఉదయం):
అంగన్వాడి కేంద్రానికి దాతల సహకారం అభినందనీయమని స్థానిక నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి పేర్కొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్‌పల్లి డివిజన్ అంగన్వాడి కేంద్రంలో సోమవారం సిద్ధిరాల సంతోష్ సహకారంతో ఐదు అంగన్వాడి కేంద్రాలకు వాటర్ బబుల్స్‌లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి అంగన్వాడి కేంద్రానికి అవసరమైన వాటిని సమకూర్చడం అభినందనీయం అన్నారు. ఆయనకు ప్రత్యేకంగా అభినందించారు. అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ నవ యువ యూత్ క్లబ్ అంగన్వాడీ కేంద్రంలకు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. మౌనిక వసతులు కల్పిస్తున్నారని అన్నారు.
అంగన్వాడీ అభివృద్ధి తోడుపాడుతున్నారన్నారు.వారి సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమం లో నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వకుమారస్వామి, ఉపాధ్యక్షులు రమెష్ రెడ్డి , అంగన్వాడీ టీచర్లు కనకవ్వ, అనిత, మాధవి, సుజాత, స్వప్న, సంగీత లు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం
నిరంతరం పోరాటం

- రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు

తుక్కుగూడ, ఆగస్టు12(నమస్తే ఉదయం):
ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామనిరంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ తుక్కుగూడ లో సూరంగుట్ట ఆటో డ్రైవర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ

ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు కార్మిక జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే రామస్వామి, ఆటో డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కే చందు యాదవ్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శిలు వనంపల్లి జైపాల్ రెడ్డి, దత్తు నాయక్, ఆటో డ్రైవర్స్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరేందర్, మండల నాయకులు యాదయ్య, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్స్ పాల్గొన్నారు.

ప్రజల నుండి ప్రజావాణికి వచ్చిన మొత్తం 35 ఫిర్యాదులు

వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12(నమస్తే ఉదయం):
ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశం హాలులో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు కలెక్టర్ సూచించారు.
ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం మొత్తం 35 ఫిర్యాదులు అందాయని, వచ్చిన

దరకాస్తులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శ్రీనివాస రావు, ఆర్డీఓ రాంచందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి చేజారిన నకిరేకల్ మున్సిపాలిటీ

నల్లగొండ,ఆగస్టు12(నమస్తే ఉదయం): నకిరేకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ పాగ వేసింది. నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టారు. మొత్తం 20 మంది కౌన్సిలర్లు ఉండగా.. వారిలో 16 మంది అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా నిలిచారు. మిగిలిన నలుగురు సభ్యులు ఈ అవిశ్వాస తీర్మానానికి హాజరు కాలేదు. దీంతో అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో నకరేకల్ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ కోల్పోయింది. దీంతో నకిరేకల్ మున్సిపల్ పీఠం హస్తం పార్టీకి దక్కుతుంది. ఎమ్మెల్యే వేముల వీరేశం అవిశ్వాసంలో చక్రం తిప్పాడు. త్వరలోనే నకలిరేకల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నుంచి కొత్త ఛైర్మన్ ఎన్నిక కానుంది.

మునిసిపల్ చైర్మన్ కేశవ్‌ను అభిమానిస్తున్న ప్రజలు, అన్నదాన కార్యక్రమంలో భోజనం చేస్తున్న భక్తులు

వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి వార్షికోత్సవం

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12(నమస్తే ఉదయం):
గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు హమాలీ కాలనీలో గల శ్రీ అభయాంజనేయ దేవస్థాన 8వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... గద్వాల ప్రజలందరూ సుబిక్షంగా ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు.అనంతరం మున్సిపల్ చైర్మన్‌ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గీతమ్మనాగులుయాదవ్, శ్రీను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.కోటేష్, రంజిత్ కుమార్, నెంబర్ నర్సింహులు కమ్మరిరాము, వడ్డేకృష్ణ మరియు భక్తులు, నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గ్రంథ పాలకుల దినోత్సవం

రాజేంద్రనగర్, ఆగస్టు12(నమస్తే ఉదయం):
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ లో సోమవారం జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ 132 వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి పుష్పాంజలి ఘటించారు. యూనివర్శిటీ లైబ్రేరియన్ డాక్టర్ ఎన్.పి.రవికుమార్, రంగనాథన్ గ్రంథాలయ శాస్త్రంలో చేసిన కృషిని కొనియాడారు. విద్యార్థులందరికీ గ్రంథాలయం యొక్క ఉపయోగం, దాని ప్రాముఖ్యతను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉన్నతాదికారులు, కేఎంసీలో పనిచేస్తున్నా టెక్నికల్ స్టాఫ్, రీసెర్చ్ స్కాలర్స్, మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ రంగనాథన్‌కు ఘన నివాళి అర్పించారు. డాక్టర్ రంగనాథన్ గ్రంథాలయ సేవలకు గుర్తింపు తెచ్చారన్నారు.
రంగనాథన్ గ్రంథాలయ సేవలకు చేసిన కృషిని పురస్కరించుకొని ఆయన జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం లైబ్రేరియన్ డేని జరుపుకుంటున్నట్లు వెల్లడించారు. రంగనాథన్ గ్రంథాలయ సేవల గురించి యూనివర్సిటి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ టెక్నికల్ అసిస్టెట్ డి.వి.సత్యనారాయణ, సూపరిడెంట్ సుధాకర్,రాము, ఎ.అంజనేయులు తదితరులు విశేషంగా పాల్గొన్నారు.



డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న అధికారులు

ప్రతి విద్యార్థికి ఆన్‌లైన్ 'శాశ్వత విద్యా సంఖ్య' ఇవ్వాలి

ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమన్యాలకు ఎంఈఓ శంకర్ రాథోడ్ సూచన

రాజేంద్రనగర్, ఆగస్టు12(నమస్తే ఉదయం):
రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ జారీ చేసే ఆదేశాలను ప్రతి పాఠశాల పాటించాలని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి కె. శంకర్ రాథోడ్ సూచించారు. విద్యార్థినీ, విద్యార్థుల బోనఫైడ్ జారీ చేసే సమయంలో తప్పనిసరి పిన్ నంబర్ పొందుపరుచాలని ఆయన చెప్పారు. మండల విద్యా శాఖ అధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. శంకర్ రాథోడ్ ను సోమవారం రాజేంద్రనగర్, గండిపేట్ మండలాల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘాల ప్రతినిధుల బృంధం మర్యాధపూర్వకంగా కలిసింది. ఈసందర్భంగా యాజమన్య సంఘాల ప్రతినిధులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశామయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పిన్ నంబర్(శాశ్వత విద్యా సంఖ్య) ఆన్ లైన్ లో నమోదు చేయాలని, అదే పిన్ నంబర్ ఆ విద్యార్థి 12వ తరగతి వరకు కొనసాగుతుందని తెలిపారు. ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్ల జారీలో అంతర జిల్లా, ఇతర రాష్ట్రాలకు వెళ్లె విద్యార్థులకు మండల విద్యాధికారి నంతకం అవసరం మేర తన కార్యాలయానికి వచ్చి యాజమాన్యాలు నంతకం తీసుకోవచ్చని ఆయన చెప్పారు. ప్రభుత్వ సెలవు దినాలు తప్పకుండా టించాలన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రతి పాఠశాలకు విద్యాశాఖ అధికారిగా తన పరిధిలోని సహాయ, సహకారాలు ఉంటాయన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు, పాఠశాలల నిర్వాహకులు కూడా సహకరించాలని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షుడు ప్రభాకరాచారి, ప్రధాన కార్యదర్శి శ్రావన్ కుమార్, కోశాధికారి ఎన్.ఆర్.రజనీకాంత్, స్పోర్ట్స్ కార్యదర్శి బోయ లక్ష్మణ్, గండిపేట్ మండల అధ్యక్షుడు ఆనంద్, ప్రధానకార్యదర్శి నర్సింహారెడ్డి, కోశాధికారి ప్రకాష్ సింగ్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఎ. యాదగిరి, ప్రతినిధులు భాస్కర్, శోభారాణి, నాగసీత, వాజీద్, రాజేంద్రనగర్ ప్రసాద్, సందీప్, మదుసూధన్, నరేందర్, ఐలయ్య, వెంకటేశ్ చారి, కరుణాకర్, సలీమ్, ఎతేశ్యామ్మొద్దీన్, భీమయ్య, మనోహర్, జగనాథమ్, వెంకటేశ్వర్లు, రఫీ, రాములు, హర్ష, ముస్తాక్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ ఎం ఈ ఓ కె. శంకర్ రాథోడ్ ను కలసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలుపుతున్న రాజేంద్రనగర్, గండిపేట్ మండలాల గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ప్రతినిధులు

పత్తి కుంటను అభివృద్ధి చేయండి

జోనల్ కమిషనర్ వెంకన్నను కలసి విజ్ఞప్తి చేసిన శ్రీధర్

రాజేంద్రనగర్, ఆగస్టు12(నమస్తే ఉదయం):
రాజేంద్రనగర్ పత్తికుంటను వినాయక నిమజ్జనాల కోసం అభివృద్ధి చేయాలని కోరుతూ సోమవారం గ్రేటర్ దక్షిణ మండల జోనల్ కమిషనర్ వెంకన్నను రాజేంద్రనగర్ సర్కిల్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, కార్యదర్శి జోగి రవి లు కలసి వినతిపత్రం అందజేశారు . దుంకుడు బండల పై నుండి వచ్చే స్వచ్ఛ మైన వర్షం నీరు పత్తి కుంట కు వచ్చే దారి లో చాలా చెత్త చెదారం ఉందని దానిని తొలగిస్తే తప్ప నీరు చెరువు లోకి రాదన్నారు. చుట్టు ప్రక్కల చాలా మంది డంపింగ్ మట్టి తెచ్చి పోస్తున్నారని ఆ మట్టిని తీసివేయాలన్నారు. పత్తి కుంట లోని నీరు బైటకు పోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి కుంట పరిసరాలలో
లైటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. రోడ్డు పక్కన లారీలు బస్సులు వచ్చి అక్కడే శుభ్రం చేయటం జరుగుతుందని అవి ఆపకుండా చూడాలన్నారు. సెప్టెంబరు 7 వ తేదీన వినాయక చవితి వరకు పత్తి కుంట లో పనులు పూర్తి కావాలన్నారు. జోనల్ కమీషనర్‌తో పాటు రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ కె.రవి కుమార్ కూడా జోనల్ కమిషనర్ వద్ద ఉన్నారు.
జోనల్ కమిషనర్ వెంకన్న స్పందించి వెంటనే అంచనాలు తీసుకుని రావలసిందిగా ఈ ఈ నరేందర్ గౌడ్‌కు ఆదేశాలు జారీ చేశారు.



జోనల్ కమిషనర్ వెంకన్నకు వినతి పత్రం అందజేస్తున్న గణేష్ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్

కిషన్ గూడలో 15 లక్షల అభివృద్ధి
పనులకు ప్రారంభోత్సవం

పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్థానిక కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ గౌడ్.

శంషాబాద్, ఆగస్టు 12(నమస్తే ఉదయం):
శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని కిషన్ గూడ 11వ వార్డులో సుమారు 15 లక్షల రూపాయలతో పూర్తిచేసిన సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సోమవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ శంషాబాద్ ప్రజలకు కనీస అవసరాలు అందించి ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్. గణేష్ గుప్తా. నర్సింగ్ కమిటీ మాజీ చైర్మన్ దూదల వెంకటేష్ గౌడ్.. సీనియర్ నాయకులు రాచ మల్ల సురేష్ కుమార్. పెదిలిపాటి ప్రవీణ్ గౌడ్. దొడ్డి పెంటయ్య కొండ దర్శన్ గౌడ్, కొండ శంకర్. బాతుకు మహేష్. విశ్వనాథం. రాజు. పి రమేష్. నాగరాజ్. దర్శన్. నిరంజన్. రవి. ప్రసాద్. ఆర్ రమేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed and Published MEKALA DAMODAR REDDY on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699. Cell: 9492148733